క్లుప్తంగా

చెత్త సేకరణకు సహకరించాలి

మోత్కూరు : తడి, పొడి చెత్త సేకరణకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కె.సతీష్‌కుమార్ అన్నారు. ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్ కాలనీలో పారిశుద్ధ్య పనులను, వృథాగా పోతున్న నీటి నల్లాలను ఆయన పరిశీలించారు.ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ వీరస్వామి, నర్సింహాచారి, రాము, నర్సింహ, బీముడు ఉన్నారు.

నూతన కమిటీల ఎన్నిక

భువనగిరి : పట్టణ కేంద్రంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ ఐఎన్‌టీయూసీ-327 సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా, డివిజన్ కమిటీలను ఎన్నుకున్నారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా సుంకు సతీస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కూసంగి శ్రీనివాస్, కోశాధికారిగా ఇంజ మహేష్, వర్కింగ్‌ప్రెసిడెంట్‌గా బింగి నరేష్, ఎర్ర బాలరాజు, డివిజన్ అధ్యక్షుడిగా గ్యార నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శిగా రాపోలు రాంచంద్రారెడ్డి, కోశాధికారిగా రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కోల మహేష్‌లను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం యూనియన్‌రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ మాట్లాడుతూ ఆర్టిజన్ల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిస్కౌంట్ కంపెనీ అధ్యక్షుడు సురేష్‌కుమార్, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ తులసీ దాస్, శ్రీనివాస్‌రావు, రవీందర్‌రెడ్డి, హరిసంగ్, ఐలయ్య పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘం కమిటీ..

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని పుట్టపాక గ్రామ పద్మశాలీ సంఘం సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్క వెంకటేశం సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా సామల భాస్కర్, వర్కాల చంద్రశేఖర్, రచ్చ బుచ్చయ్య, గజం శ్రవణ్ కుమార్, పానుగంటి నరసింహారావు, గౌరవ అధ్యక్షుడిగా తిరందాసు దశరథ, అధ్యక్షుడిగా గజం హనుమంతు, ఉపాధ్యక్షులుగా గజం వెంకటేశ్వర్లు, పానుగంటి వెంకట్రావు, ప్రధాన కార్యదర్శిగా గూడెల్లి బాలరాజు, సహాయ కార్యదర్శులుగా చెరుపెల్లి అఖిల, రావిరాల మల్లేష్, కోశాధికారిగా ఐటిపాముల శంకర్,కార్యవర్గ సభ్యులుగా గజం నరసింహ, వంగర శ్రీనివాసరావు, కోడి శివరాములు, చిలుకూరి రమేష్, సామల యాదయ్య, వాసం మహేష్, కొలను శంకర్, గంజి శంకరయ్య, తడక వెంకటేశ్వర్లు, గజం రమేష్, గుండు చంద్రకళలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీధర్, ఉపాధ్యక్షులు బింగి వైకుంఠం, హరిప్రసాద్, మంత్రి బాలరాజు శ్రీమతి సామల విజయలక్ష్మి, పుష్పలత పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

చౌటప్పల్ రూరల్: చౌటుప్పల్ మండలం చిన్నకొండూర్ గ్రామానికి చెందిన కొండూరు రాధమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.40వేల చెక్కును ఆదివారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు ఒక్క శ్రీనాథ్, నాయకులు తీగుళ్ల చంద్రయ్య, దైద మోహన్‌రెడ్డి, చిరంజీవి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

రామన్నపేట : రామన్నపేట బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం తైక్వాండో పోటీలను నిర్వహించారు. రామన్నపేట, చిట్యాల మండలాలకు చెందిన క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో 13మంది ఎల్లోబెల్ట్‌ను, 13మంది ఎల్లో-1 బెల్ట్‌ను, ఏడుగురు గ్రీన్‌బెల్ట్‌ను, ఇద్దరు గ్రీన్-1బెల్ట్‌లను సాధించారు. తైక్వాండో మాస్టర్ పట్టెడి సుధాకర్ చీఫ్ ఎగ్జామినర్‌గా వ్యవహరించాడు. విస్‌మార్గ్ కంపెనీ ప్రతినిధి ఎం.గోపీనాద్ విజేతలకు బెల్ట్‌లను అందజేశారు.

బెల్ట్ దుకాణాలపై పోలీసుల దాడులు

భువనగిరిటౌన్ : పట్టణంలోని ఇందిరానగర్‌లో రెండు బెల్ట్ దుకాణాలపై ఆదివారం రాత్రి పోలీసులు దాడులు నిర్వహించారు. బెల్ట్ షాపు నిర్వాహకులు బర్రె వంశీ, వెంకటేష్‌లు మద్యం విక్రయిస్తుండగా సుమారు 14బీర్లు, 24లిక్కర్ బాటిళ్లను పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న మద్యాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సదరు బెల్ట్‌షాపు నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ లక్ష్మీనారాయణ తెలిపారు.

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధి లింగోజిగూడెం గ్రామంలో అక్రమంగా మద్యం నిల్వ ఉంచిన ఓ ఇంటిపై పోలీసులు ఆదివారం దాడి చేశారు. మద్యం నిల్వ ఉంచి విక్రయిస్తున్న ఇంటి యజమాని పిట్టల నర్సింహను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రూ.5వేల విలువ గల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ మన్మథకుమార్ తెలిపారు.

మేకల భాస్కరరాయుడు సేవలు చిరస్మరణీయం

మోత్కూరు : మోత్కూరు పట్టణానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు మేకల భాస్కరరాయుడు సేవలు చిరస్మరణీయమని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని కేఆర్ భవన్‌లో భాస్కరరాయుడు సంస్మరణ సభను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కరరాయుడు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, నాయకులు పులకరం మల్లేషం, తాడూరి లక్ష్మీనర్సయ్య, బోయిని ఉప్పలయ్య, అశోక్, బోయిని వెంకన్న, హరీష్, మల్లెబోయిన అంజయ్య, మచ్చగిరి, నర్సింహ పాల్గొన్నారు.

యథేచ్ఛగా చెట్ల నరికివేత

- బొగ్గు బట్టీలకు తరలుతున్న కలప
- పట్టించుకోని అధికారులు

రాజాపేట : పర్యావరణాన్ని కాపాడడంతో పాటు పచ్చదనాన్ని పెంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఓ వైపు వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటుతూ కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటే... మరోవైపు అక్రమార్కులు ఏపుగా పెరిగిన చెట్లను నరికి సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో పచ్చనిచెట్లు ప్రగతికి మెట్లు అన్ననినాదం కేవలం గోడల మీద రాతలకే పరిమితమవుతోంది.

నిబంధనలు బేఖాతరు

మండలంలో కలప వ్యాపారులు తక్కువ ధరకు చెట్లను కొనుగోలు చేసి వాటిని నరికి బొగ్గు బట్టీలకు క్వింటాళ్ల చొప్పున అమ్ముకుంటున్నారు. ప్రభుత్వ భూముల్లో, రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లను నరికివేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చెట్లను నరకాలంటే వాల్టా చట్ట ప్రకారం అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాలనే నిబంధనలు ఉన్నాయి. అయినా ఎవరూ ఆ నిబంధనలు పట్టించుకోవడం లేదు. మండలంలోని దూదివెంకటాపురం గ్రామ రెవెన్యూ పరిధిలో గతేడాది గ్రామానికి చెందిన పలువురు 291, 292, 296, 297 భూముల్లో 50 ఎకరాల విస్తీరణంలో ఉన్న చెట్లు నరికివేసినట్లు పలువురు గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. అదే గ్రామంలో



దూదివెంకటాపరం శివారులో చెట్లను నరికి ట్రాక్టర్లలో లోడ్ చేస్తున్న కూలీలు

ఈ నెల 1న మళ్లీ పచ్చని చెట్లను కట్టెల వ్యాపారులు నేలమట్టం చేస్తున్నారని అధికారులకు ఫిర్యాదు చేశారు. పచ్చని చెట్లను కాపా డాల్సిన సంబంధిత అధికారులు విషయం తెలిసినా అటువైపు కన్నెత్తి చూడడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

విచ్చలవిడిగా బొగ్గు బట్టీలు..

మండలాల పరిధిలోని పలుగ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా కొందరు బొగ్గుల బట్టిలు నిర్వహిస్తున్నారు. బొగ్గు బట్టీలకు అటవీ,రెవెన్యూ, గ్రామ పంచాయతీ అనుమతులతో పాటు పర్యావరణకు హాని కలగని విధంగా నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. కానీ మండలంలో నిర్వహించే బొగ్గు బట్టీలకు ఎలాంటి అనుమతులు లేకున్నా సంబంధిత అధికారులు బొగ్గు బట్టీల వ్యాపారుల నుంచి ముడుపులు తీసుకుని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.



దూదివెంకటాపురం శివారులో బొగ్గుబట్టీలకు తరలించిన కలప

సర్కా ర్ తుమ్మ చెట్లను నరికి.. వాటితో బొగ్గు తయారు చేసుకునేందుకు బొగ్గు బట్టీలకు మాత్రమే అనుమతి ఉంటుంది. కానీ నెమిల, దూదివెంకటాపురం శివారు ప్రాంతాల్లో వెలసిన బొగ్గు బట్టీల్లో సర్కారు తుమ్మతో పాటు చింత, వేప, మర్రి, రాగి, తుమ్మ చెట్ల కలపను కూడా బొగ్గుబట్టీల్లో వాడుతున్నారని ఆరోపణలున్నాయి. చెట్ల వేర్లు బొగ్గుబట్టీలకు వినియోగిస్తున్నామని చెబుతూ పెద్ద పెద్ద చెట్లు మొద్దులను బట్టీలకు వినియోగిస్తూ బొగ్గు తయారు చేస్తున్నారు. ఇష్టానుసారంగా చెట్లు నరికివేస్తుండడంతో సకాలంలో వర్షాలు కురవడంలేదని, పర్యావరణానికి కూడా హాని కలుగుతుందని పలువురు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి బొగ్గు బట్టిలపై, అనుమతులు లేకుండా చెట్లను నరికివేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి



ఎలాంటి అనుమతులు లేకుండా పెద్ద పెద్ద చెట్లను నిరికివేస్తున్నారు. పట్టాభూములే కాకుండా ప్రభుత్వ భూములు, రోడ్లవెంట ఉన్న చెట్లను నరికివేస్తూ రాత్రికి రాత్రి బొగ్గు బట్టీలకు తరలించి సొమ్ముచేసుకుంటున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు. ప్రజా ప్రతినిధులు అండదండలతో వ్యాపారం జోరుగా నడిపిస్తున్నారు. అధికారులు స్పందించి చెట్ల నరకివేతకు అడ్డుకట్ట వేసి పర్యావరణాన్ని కాపాడాలని కోరుతున్నాం.

– దగ్గుల విష్ణు, దూదివెంకటాపురం

చర్య తీసుకోవాలి



మండలంలో ఇష్టానుసారంగా చెట్లు నరికివేస్తూ కలప వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు స్పందించి చెట్ల నరికివేతను నిలిపివేసి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరుతున్నాం.

– జూకంటి ప్రవీణ్‌కుమార్, పారుపల్లి

అనుమతులు ఇవ్వలేదు

మండలంలో చెట్ల నరికివేతకు, బొగ్గుబట్టీల నిర్వాహణకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. అనుమతులు లేకుండా చెట్ల నరికివేస్తే చర్య తీసుకుంటాం. అనుమతులు లేకుండా బొగ్గుబట్టీలు ఏర్పాటు చేసిన.. నిబంధనలు పాటించకున్న చర్య తీసుకుంటాం.

– దామోదర్ తహసీల్దార్, రాజాపేట

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

రాజాపేట : స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వం అందించే రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు అందిస్తామన్నారు. రాజాపేట మండలానికి ఇప్పటికే గోదావరి జలాలతో సాగునీరు అందించామని మరికొన్ని గ్రామాలకు త్వరలో అందిస్తామన్నారు. ప్రమాదకరంగా ఉన్న కొలనుపాక, కాల్వపల్లి బ్రిడ్జిలను పది రోజుల్లో పనులు ప్రారంభించేలా చూస్తామన్నారు. ప్రభుత్వ ప్రథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలరాజు గౌడ్, విఠల్ నాయక్, నాయకులు బుడిగె పెంటయ్య గౌడ్, ఇంజ నరేష్, రంగ నరేష్, రాంజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన

భువనగిరిటౌన్ : అమెరికా నుంచి వందలాది మంది భారతీయుల్ని బహిష్కరించి వారిని యుద్ధ విమానాల్లో తీసుకరావడాన్ని ఖండిస్తూ డీవైఎఫ్ఐ నాయకులు పట్టణ కేంద్రంలో ఆదివారం చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ అమెరికాలో వలస దారులుగా ఉన్న భారతీయులను కాళ్లు, చేతులకు సంకెళ్లు వేసి యుద్ధ ఖైదీల్లాగా పంపించడం తగదన్నారు. యుద్ధంలో పట్టుబడిన ఖైదీలను కూడా గౌరవంగా చూడాలని నిబంధనలు ఉన్నాయని తెలిపారు. ప్రధాని మోదీ అనుసరించిన ఆర్థిక విధానాలు, నిరుద్యోగాన్ని పెంచి పోషించడం వల్లే గత్యంతరం లేక భారతదేశ యువత వలస వెళ్తున్నారన్నారు. వికసిత భారత్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఏమాత్రం సరిపోదన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధుకృష్ణ, గడ్డం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షుడు బొనగిరి గణేష్,దయ్యాల మల్లేష్ ,సహాయ కార్యదర్శులు కవిడే సురేష్, ఎండి సలీం, మెట్టు శ్రవణ్, గుడ్డేటి సుర్జిత్, జిల్లా కమిటీ సభ్యులు చెన్న రాజేష్, రత్నం శ్రీకాంత్, వడ్డేమాను విప్లవ్ కుమార్, బోదాసు నరేష్, శానగొండ రాము, ఎస్ కె రియాజ్, పోగుల ఉపేందర్, గడ్డం కనుకరాజు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన తెలుపుతున్న డీవైఎఫ్ఐ నాయకులు

ఆలయానికి విరాళం అందజేత

బీబీనగర్: మండలంలోని పడమటిసోమారం గ్రామంలో గల శ్రీలింగబస్వేశ్వర స్వామి ఆలయానికి ఆలేరు పరిధిలోని శారాజీపేటకు చెందిన గిరిలత ఆదివారం రూ. 52వేలు, పడమటి సోమారం గ్రామస్తుడు సంగం గీతుఉమేష్‌లు రూ. లక్ష విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ సందిగారి బస్వయ్య, మాజీ చైర్మన్ యర్రబోతు శ్రీనివాస్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు బలరాం, గోపాల్‌రెడ్డి, వెంకటేష్, శ్రీశైలం, భాస్కర్ పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు : అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ఆదివారం మోత్కూరులోని ఆర్యవైశ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం బునాదిగాని కాల్వ పనులను ప్రారంభిస్తామన్నారు. మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. ఏడాది లోపు ఆర్టీసీ డిపో మంజూరు చేయిస్తానని స్పష్టం చేశారు. అడ్డగూడూరులోని 165 సర్వే నెంబర్‌లో 125 ఎకరాలలో త్వరలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గానికి నేనే లీడర్, గీత గీసేది ఎమ్మెల్యేనే ఖబడ్దార్ అని ఇటీవల అయనకు వ్యతిరేకంగా మోత్కూరులో నియోజకవర్గ స్థాయిలో సభ నిర్వహించిన అసమ్మతి వర్గం నేతలను ఉద్దేశించి హెచ్చరించారు. ఎమ్మెల్యే సంతకం పెడితేనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతాయని గుర్తుంచుకోవాలన్నారు. ప్రభుత్వం, మంత్రి వర్గము, ఆ తరువాత నియోజకవర్గ ఎమ్మెల్యేనే రారాజని, ఎవరు ఎన్ని నాటకాలు ఆడిన చెల్లవన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపెద్ది మల్లారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గుర్రం కవిత, మాజీ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, ముద్దం జయశ్రీ, మార్కెట్ డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, పోచం జగన్నాథం, విద్యాసాగర్ ఉన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మోత్కూరు : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



సంస్థాన్‌నారాయణపురం : సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2009-2010 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొరుటూరి జ్యోతి, మాధవి, మౌనిక, ఇంద్రజ, సునీత, లక్ష్మణ్, సురేష్, కార్తీక్, మహేష్, సతీష్, రాజు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని జనగాం గ్రామంలోని జెడ్పీ పాఠశాల 1994-95 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు విజయరావు, సత్యనారాయణరెడ్డి, పురుషోత్తోమ రాజు, వేణు, సలీమా, వనమా, నాగభూషణంలను సన్మానించారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు.

వాగుపై బ్రిడ్జి నిర్మించాలని సంతకాల సేకరణ

భువనగిరి : మండలంలోని బస్వాపురం గ్రామం నుంచి భువనగిరికి వెళ్లే మార్గంలో ఉసిరిలే వాగుపై బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ మాట్లాడుతూ.. గతంలో వాగుపై బ్రిడ్జిని ప్రస్తుతం శిథిలావస్థకు చేరిందన్నారు. వాగు పై బ్రిడ్జి నిర్మాణనికి నిధులు కేటాయించి బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టేందుకు స్థానిక ప్రజాప్రతివిధి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యవర్గ సభ్యుడు ఉడుత రాఘవులు, శాఖ కార్యదర్శి చిక్క బిక్షపతి, మాజీ సర్పంచ్ ఉడుత సత్యనారాయణ, నాయకులు రాసాల కృష్ణ, పులి లక్ష్మీనర్సయ్య, మర్రి వెంకటేశం, సత్తయ్య, శ్రీశైలం, రాంచంద్రయ్య, బాలకృష్ణ, సత్యనారాయణ పాల్గొన్నారు.



సంతకాలు సేకరిస్తున్న ఏశాల అశోక్

కనులపండువగా కల్యాణ మహోత్సవం

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి సరిహద్దులోని శ్రీ అనంత స్వర్ణగిరి శ్రీ మహాలక్ష్మి ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం శ్రీ మహాలక్ష్మీ శ్రీమన్నారాయణస్వామి కల్యాణ మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. సుదర్శన హోమం,ఏ పూర్ణాహుతి, బలిహరణ, మంగళ శాసనములులతో పాటు విష్ణు సహస్రనామాలు , స్తోత్ర పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామదాసు సేవాసమతి అధ్యక్షుడు ఉంద్ర లింగారెడ్డి, మాజీసర్పంచ్ ఉంద్ర భాగ్యమ్మ, నార్కట్‌పల్లి మండలకాంగ్రెస్ అధ్యక్షుడు బత్తుల ఊశయ్య, బండ సాగర్‌రెడ్డి, జెర్రిపోతుల వెంకన్న, దాసరి రాజు, కమ్మల మల్లేష్, యాట వెంకన్న, వర్రె నర్సింహ, వేముల సైదులు, సత్తయ్య పాల్గొన్నారు.



రామన్నపేట : తాళిబొట్టు చూపిస్తున్న అర్చకుడు

సిరిపురంలో..

మండలంలోని సిరిపురం గ్రామంలో గల శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి ఆలయ వార్షికోత్సవాలు ఆదివారం కొనసాగాయి. ఉత్సవాల్లో భాగంగా స్వామివారి కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ ఏళ్ల నాగమణిబుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఎదుర్కోళ్ల కార్యక్రమం అనంతరం యాగ్నికబ్రహ్మ నాగార్జున ఆచార్యుల అర్చకత్వంలో కల్యాణఘట్టాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. మహిళలు వడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కల్యాణానికి ముందు ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. ఏబీఆర్ నాగమణి ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. వేడుకల్లో ఆలయ చైర్మన్ ఏళ్ల నాగమణిబుచ్చిరెడ్డి, డైరెక్టర్ ఏళ్ల రాజశేఖర్‌రెడ్డి, రాపోలు నర్సింహ, రమేష్, అప్పం రామేశ్వరం, రమేష్, అంజయ్య, చంద్రారెడ్డి, ఆలయ పూజారి అంజయ్య పాల్గొన్నారు.

వైభవంగా సీతా రామచంద్ర స్వామి కల్యాణోత్సవం

వలిగొండ : మండలంలోని అరూర్ మధిర అప్పారెడ్డిపల్లిలో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శ్రీ సీతారామ చంద్రస్వామి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ బేతోజు సత్యనారాయణ శాస్త్రి సిద్ధాంతి ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో తుమ్మల రవీందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, కరుణాకర్ రెడ్డి, వెంకట్ నారాయణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

త్రిపుర గవర్నర్‌ను కలిసిన గూడూరు నారాయణ రెడ్డి

బీబీనగర్: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి ఆదివారం త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయాలు తదితర అంశాలపై గవర్నర్‌కు వివరించినట్లు ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

భూదాన్‌పోచంపల్లి: రోడ్డుప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన ఆదివారం మధ్యాహ్నం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. పట్టణ కేంద్రానికి చెందిన చేనేత కార్మికుడు జట్ల రాము నివాసానికి మార్కండేశ్వర స్వామి జాతరకు జల్ల దేవేందర్ వచ్చాడు. ఆదివారం మధ్యాహ్నం ఇద్దరూ కలిసి వ్యక్తిగత పనిమీద స్కూటీపై జలాల్‌పురం వెళ్లి తిరిగి పోచంపల్లికి వస్తున్నారు. ఈ క్రమంలో టీహాజ్ సమీపానికి రాగానే ఎదురుగా రాంగ్ రూట్‌లో వచ్చిన మరో స్కూటీని తప్పించబోయి రోడ్డుపై పడిపోయారు. ఈ ప్రమాదంలో జట్ల రాము తలకు తీవ్ర గాయాలయ్యాయి. దేవేందర్‌కు స్వల్పగాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న వాహనదారులు గమనించి పోలీసులకు, కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కాగా.. తలకు తీవ్రగాయమైన జట్ల రాము ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. 09 సీపీఎల్ 05 : నృత్యాలు చేస్తున్న విద్యార్థినీలు

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మ దహనం



తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మ దహనం చేస్తున్న రెడ్డి సంఘం నాయకులు

భూదాన్‌పోచంపల్లి : రెడ్డి కులస్తులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మను ఆదివారం పట్టణకేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో దహనం చేశారు. అనంతరం అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కుల, మతాలను రెచ్చగొడుతూ మల్లన్న పబ్బం గడుపుకుంటున్నాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు రామసాని చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు నోముల నాగిరెడ్డి, ఏనుగు సంజీవరెడ్డి, కొమిరెల్లి శేఖర్‌రెడ్డి, కేసారం కొండల్ రెడ్డి, కందాడి భూపాల్‌రెడ్డి, సామల మల్లారెడ్డి, ఏనుగు కిషన్‌రెడ్డి, బొక్క బాల్‌రెడ్డి, సామల రాజిరెడ్డి, ఏనుగు శ్రీనివాస్‌రెడ్డి, పిట్ట శ్రీనివాస్‌రెడ్డి, నోముల బస్వారెడ్డి, రామిడి పాండురెడ్డి, సుధాకర్ రెడ్డి, యాదిరెడ్డి, సద్దుపల్లి నవీన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, సుధీర్‌రెడ్డి, అశ్విన్‌రెడ్డి, సత్తిరెడ్డి, శేఖర్‌రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి



విజేతలకు బహుమతులు అంజేస్తున్న ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం: యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని సర్వేల్ గ్రామంలో శ్రీ రామాలింగేశ్వర స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వాలీబాల్ పోటీల విజేతలకు ఆదివారం బహుమతులు అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్ యువత చేతులల్లోనే ఉందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ గుత్త ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతివెంకటేశం, గుత్తా శ్రీధర్‌రెడ్డి, ముద్దంగుల నర్సింహ, ఎనుముల శంకర్‌రెడ్డి, శేఖర్ రెడ్డి, దోనూరి జైపాల్‌రెడ్డి, నర్సింహ, సతీష్‌కుమార్, చిలకరాజు రాజు, రమణరెడ్డి పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు



బొమ్మలరామారం : హోమం నిర్వహిస్తున్న భక్తులు

బొమ్మలరామారం : మండలంలోని నాగినేనిపల్లిలో గల శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు నేరళ్లపల్లి లక్ష్మయ్య శర్మ, హరిబాబు శర్మనిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి, కొండోజు ఆంజనేయులు, జంగారెడ్డి, మామిళ్ల కృష్ణ, మల్లారెడ్డి, బోగ కల్పన వెంకటేష్, బీరప్ప, నర్సింహ రెడ్డి, మౌలాన పాష పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని శ్రీకనక దుర్గ దేవాలయ వార్షికోత్సవాలు ఆదివారం కొనసాగాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో మహా కలశస్థాపన, మండపారాధన, అగ్ని ప్రతిష్ఠ, నిత్య హోమాలను నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త ఏనుగు సుగంధిని సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలి

భువనగిరి: ప్రభుత్వ భూమలను సాగు చేసుకుంటున్న పేదలకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పల్లెర్ల అంజయ్య అన్నారు. ఆదివారం మండలంలోని పెంచికల్‌పహాడ్, రామకృష్ణాపురం గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి వ్యవసాయ కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో భూ పంపిణీ నిషేధం ఉండడం వల్ల గత 20 సంవత్సరాల నుంచి పేదలకు ప్రభుత్వం భూములు ఇవ్వడం లేదన్నారు. ఈ కా ర్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు సిలివేరు ఎల్లయ్య, నాయకులు యాదగిరి, ఎల్లయ్య, చింతల సతీష్, గొలుసుల మల్లమ్మ,ఎల్లమ్మ, దుర్గమ్మ, మౌనికఅండాలు, మంగమ్మ, రమాదేవి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

ఆత్మకూరు(ఎం): సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరమని ఎస్ఐ కృష్ణయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అపరిత వ్యక్తులు పంపే లింక్‌లు ఓపెన్ చేయొద్దన్నారు. ఎవరికీ తొందరపడి బ్యాంక్ వివరాలు చెప్పొద్దన్నారు. తొందరపడి వివరాలు చెబితే ఖాతా నుంచి నగదు బదిలీ అయ్యే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో గనగాని మల్లేశం గౌడ్, గనగాని నర్సింహ, యాస అంజిరెడ్డి, ఏనూతల రాములు, కట్టెకోల వసంత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలి



విద్యార్థులతో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు

చౌటుప్పల్ : విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలని శ్రీగాయత్రి విద్యాసంస్థల చైర్మన్ బండారు మయూర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని గాయత్రి జూనియర్ కళాశాలలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆట, పాటలతో అలరించారు. కార్యక్రమంలో కరస్పాంటిండెంట్‌సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు.